APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 18-04-2025 | సంపుటి : 15 | సంచిక : 260 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



సొరంగంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

2లో



కాంట్రాక్ట్ టీచర్ల గాంధీభవన్ ముట్టడి

2లో

# సెక్రటేరియట్ గోడలకు చెవులు!

- టీజీ సచివాలయ గేటు దాటుతున్న కీలక విషయాలు
- విపక్ష పార్టీ మీడియాతో సంబంధాలు, వెంటనే చేరవేత
- ఆచరణకు ముందే విపక్ష నేతలకు అందుతున్న ఉప్పు
- ముఖ్యమంత్రి పేషీల్లోనూ ఓ అధికారి బరి తెగింపు
- గతంలోనే పలు బదిలీలు, ఐనా సమాచార మార్పిడి
- పాతుకుపోయిన పాతసిబ్బందిపై నిఘా వైఫల్యం
- ఆ ఒక్కటి తప్ప సమాచారమంతా బయటకు చేరవేత
- విపక్షాలతో రాసుకుపూసుకు తిరుగుతున్న ఓ అధికారి
- గతంలోనే ఇంటెలిజెన్స్ హెచ్చరికలు, సీఎంకు ఆధారాలు
- మంత్రుల వద్ద పాత ప్రభుత్వం అధికారులదే ఫుల్ హవా!
- సీఎం కోటరీ, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ఘన కార్యం



**(చెన్నూరి అన్వేషి) - ప్రత్యేక ప్రతినిధి, నీలగిరివార్త :**

ప్రభుత్వం ఒక పని చేయాలని ఆలోచన చేస్తుండగానే ఆ విషయం విపక్షాలకు తెలిసిపోతుంటుంది. ఒక నిర్ణయం తీసుకోగానే వెంటనే ప్రతిపక్ష పార్టీల మీడియాకు లీకులు వెళ్లిపోతాయి. గత ప్రభుత్వ హయాం నుంచి పాతుకుపోయిన కొందరు అధికారులు ప్రతిపక్షాలకు ఉప్పందిస్తున్నారని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ సర్కార్ అంటేనే మహా సముద్రం. నాలుగు గోడల మధ్య చర్చించుకుంటున్న విషయాలు గోడలు దాటుతున్నాయి. గోడలకు చెవులు ఉన్నాయంటే ఇదేనమో. తెలంగాణ అంబేద్కర్ సచివాలయం కాంగ్రెస్ సర్కార్ అంటేనే మహా సముద్రం. నాలుగు గోడల మధ్య చర్చించుకుంటున్న విషయాలు గోడలు దాటుతున్నాయి. గోడలకు చెవులు ఉన్నాయంటే ఇదేనమో. తెలంగాణ అంబేద్కర్ సచివాలయంలో ఏ ఫ్లోరులో, ఏ మంత్రి చాంబర్లో, ముఖ్య కార్యదర్శి చాంబర్లో ఏం జరుగుతున్నదో వెంటనే ప్రతిపక్షాలకు చేరిపోతున్నది లీకులపై సీఎం ఏ రేవంత్ రెడ్డి ఎంత కఠినంగా ఉన్నా అవి ఆగడం లేదు. వారిపై చర్యలు కూడా లేవు. ముఖ్యమంత్రి ఎంత గుట్టుగా నిర్ణయాలు తీసుకుంటున్నా ఆలోచనలు చేస్తున్నా ఆ విషయాలు కూడా విపక్షాల చెవుల్లోకి చేరిపోతున్నాయని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. సీఎం కోటరీలోని వారు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్లో కొందరు అదే పనిగా ప్రభుత్వ సమాచారం విపక్షాలకు నిమిషాల వ్యవధిలో చెప్పేస్తున్నారని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎలా చేరిపోతున్నాయో అర్థం కాక కొన్ని సందర్భాల్లో రేవంత్ రెడ్డి కూడా ఏం చేయలేకపోతున్నారని అంటున్నాయి లో ఏ ఫ్లోరులో, ఏ మంత్రి చాంబర్లో, ముఖ్య కార్యదర్శి చాంబర్లో ఏం జరుగుతున్నదో వెంటనే ప్రతిపక్షాలకు చేరిపోతున్నది లీకులపై సీఎం ఏ రేవంత్ రెడ్డి ఎంత కఠినంగా ఉన్నా అవి ఆగడం లేదు. వారిపై చర్యలు కూడా లేవు. ముఖ్యమంత్రి ఎంత గుట్టుగా నిర్ణయాలు తీసుకుంటున్నా, ఆలోచనలు చేస్తున్నా ఆ విషయాలు కూడా విపక్షాల చెవుల్లోకి చేరిపోతున్నాయని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. సీఎం కోటరీలోని వారు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్లో కొందరు అదే పనిగా

మిగతా 2వ పేజీలో...

## ఆయారామ్.. గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

- ఇందిర నుంచే ఫిరాయింపుల దుర్మార్గం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**హైదరాబాద్- నీలగిరివార్త :**

పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ ఫిరాయింపుల సంస్కృతి తీసుకొచ్చిందే ఇందిరాగాంధీ అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... ఫిరాయింపుల ద్వారా అపహాస్యం చేశారని అన్నారు. ఈ దేశంలో ఆయా రామ్.. గయా రామ్ ఫిరాయింపుల సంస్కృతిని తీసుకువచ్చింది హర్యానాలో నాటి ఇందిరా గాంధీ. 2004లో కాంగ్రెస్ పార్టీతో కలిసి మేం పోటీ చేశాం. 26 మంది ఎమ్మెల్యేలు మా పార్టీ తరపున గెలిస్తే అందులో పది మందిని కాంగ్రెస్ పార్టీ గుంజుకుంది. తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్. మొన్నటికి మొన్న మా ఎమ్మెల్యేలను

మిగతా 2లో...

## ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

- ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్ధం ఉన్నారు
- సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని..అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీ-ఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్‌ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ- లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు. . వ్యాపా-రవేత్తలు, రియల్ ఎస్టేట్

మిగతా 2వ పేజీలో...

## భూభారతితో ప్రతి రైతుకు భద్రత

- గతంలో ధరణిలో అనేక మోసాలు
- లోపాలు సరిదిద్ది పారదర్శక చట్టం తెచ్చాం
- భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

**నారాయణపేట- నీలగిరివార్త :**

ధరణి చట్టం ద్వారా రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు భవిష్యత్తులో రాకుండా భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతులకు భద్రత కల్పిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. భూములున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పొంగులేటి అన్నారు. ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలే చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో 'భూభారతి'పై ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. భూభారతి బిల్లు అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం. భూ భారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు. ఒక్క రూపాయి లేకుండా దరఖాస్తు చేసే



అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం. అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తాం. కోర్టులో లేని భూముల సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరిస్తాం. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో తక్కువో ఉండేదని పొంగులేటి అన్నారు. అయితే నాటి ధరణికి, నేటి భూభారతికి పోలికే లేదన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పథకాల అమలును

మిగతా 2లో...

## జపాన్ కంపెనీ వస్తోంది!

- వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి
- ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం
- సిఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ


**హైదరాబాద్- నీలగిరివార్త :**

సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. వెయ్యి కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు



ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5వేలకోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే

మిగతా 2లో...



## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

- రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా
- గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు

మిగతా 2లో...

## కదంతొక్కిన కాంగ్రెస్



- సోనియా, రాహుల్‌పై ఈడీ ఛార్జ్‌షీటు
- హైదరాబాద్ ఈడీ ఆఫీసు ముందు కాంగ్రెస్ ధర్నా
- రాహుల్ ఇమేజీని తట్టుకోలేకే కుట్ర కేసులు
- మోడీ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్
- బిజెపి కుట్రల పార్టీ అన్న వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

మిగతా 2లో...



2లో

## కాంగ్రెస్ నేతలంటే బిజెపిలో భయం

- అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు
- 2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

## వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

- చట్టసవరణకు ముందు అనేక చర్చలు జరిగాయి
- పూర్తి వివరాలు అందించేందుకు వారం సమయం కోరిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనాయి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు,లక్షల సంఖ్యలో అభ్యర్థనలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్





ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు

మిగతా 2వ పేజీలో...



# కాంట్రాక్ట్ టీచర్ల గాంధీభవన్ ముట్టడి

**పోస్టులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్**

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌ను ముట్టడించారు. మొత్తం 12 విశ్వవిద్యాలయాల్లో సుమారు 1,400 మంది కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీ-చర్స్ జేఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సామర్ల విజయేందర్ రెడ్డి నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాటలను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది గడుస్తున్నా, ఈ విషయంపై ఏ ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంట్రాక్ట్ టీ-చర్లు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారని, తమ కుటు-ంబాలను పోషించలేని దుస్థితి నెలకొన్నదని ఆయన పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు కూడా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, అందుకే చివరికి రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇప్పటి-కై-నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, తమ హామీలను నిలబెట్టుకుని యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. లేకపోతే, తమ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సొరంగంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

**మూడు షిఫ్టుల్లో ముమ్మరంగా పనులు**

**అచ్చంపేట- నీలగిరివార్త :** శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం మూడు షిఫ్ట్‌లుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగి-స్తున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఘటన జరిగి 54 రోజులుగా గడుస్తున్నా గల్లంతైన వారి జాడ తెలియరాకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎస్ఎల్‌బీసీ చేపట్టిన సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి గురువారం కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు డీ-1, డీ- 2 ప్రాంతాలలో అన్వేషణ జరిగిందని, ప్రస్తుతం డీ-2 ప్రాంతంలో పూర్తిస్థాయిలో మట్టి తవ్వకాలు, టీ-బీఎం కత్తిరింపు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డీ-2 ప్రాంతంలో 5 ఎస్కవేటర్ల సహా-యంతో పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , అత్యధికంగా ఉన్నటు-వంటి మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా టన్నెల్ బయటకి పంపుతున్నామని వెల్లడించారు. ఊట నీటిని నిర్విరామంగా బయటకు పంపించేస్తున్నట్లు-తెలిపారు. టన్నెల్ లోపల ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని నిషిద్ధ ప్రదేశంగా గుర్తించి కంచె ఏర్పాటు- చేసినట్లు-, టన్నెల్ నిపుణులు ప్రమాద ప్రదేశాన్ని నిరంతరం పరిశీలనలో ఉంచినట్లు-, సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించినట్లు- పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర సహాయక బంధాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సెక్రటేరియట్ గోడలకు చెవులు!

**మొదటిపేజీ తరువాయి..**

ప్రభుత్వ సమాచారం విపక్షాలకు నిమిషాల వ్యవధిలో చెప్పేస్తున్నారని ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎలా చేరిపోతున్నాయో అర్థం కాక కొన్ని సందర్భాల్లో రేవంత్‌రెడ్డి కూడా ఏం చేయలేకపోతున్నారని అంటు న్నాయి.

**ఆ ఒక్కటి తప్ప సమాచారమంతా సత్వరమే బయటకు చేరివేత?**

ఇటీవల రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్, లోకా యుక్త, ఉప లోకాయుక్త సెలక్షన్ కమిటీ సమావేశం ఎప్పుడు నిర్వహించేదీ ఎవరికీ తెలియదు. కానీ అం దరూ రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్, కమిషనర్ల పోస్టుల భర్తీకి సెలక్షన్ కమిటీ సమా వేశం జరుగుతుందని అనుకోగా, అకస్మాత్తుగా అజెం డా అంశం మారింది. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్, లోకాయుక్త, ఉపలోకాయుక్త పదవులకు మాత్రమే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ నాయకుడు, ప్రతిపక్ష నేత కే చంద్రశేఖర్ రావుకు నాలుగు రోజుల ముందు సమాచారం ఇచ్చి నప్పటికీ ఆయన కూడా ఈ విషయాన్నిమీడియాకు వెల్లడించని నేపథ్యం.ఈ ఒక్క సమావేశం మాత్రమే రేవంత్ రెడ్డి విషయం బయటకు పొక్కకుండా నిర్వహించడం గమనార్హం.

**విపక్షాలతో రాసుకుపూసుకు తిరుగుతున్న ఒక అధికారి?**

ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేసే ఒక పౌర సంబంధాల అధికారి విపక్ష పార్టీకి చెందిన మీడియా ప్రతినిధులతో రాసుకుపూసుకు తిరుగుతున్నారని తెలుస్తున్నది. మాజీ ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉన్న ఒక యజమాని చానల్లో తామంటే గిట్టని వారిపై ప్రత్యేక కథనాలను వండి వార్పిస్తున్నారని చెప్పుకొంటు న్నారు. ఆ ప్రతినిధి తో కలిసి కారులో తిరుగుతూ, ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్య విషయాలను చెబుతున్నారని విశ్వసనీయ వర్గాలు అంటున్నాయి. అసెంబ్లీ లాబీల్లో కూడా ఆయన ప్రభుత్వ వ్యతిరేక వార్తలు రాసే ప్రతినిధులతోనే సన్నిహితంగా మెలుగ ుతుండటం గమనార్హం. ఆయన గతంలో వారితో ఉన్న సాన్నిహిత్యం ఏమో కానీ మీడియా ప్రతినిధులు కూడా కాంగ్రెస్ పెద్దలపై గుర్రుగా ఉన్నారు. ఏదైనా ఒక అంశం లేదా సమస్యపై నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించిన మరుక్షణమే విపక్ష పార్టీ నాయకుల చెవుల్లోకి ఆ సమాచారం అంతా చేరుతోంది. ఆలోచన చేసింది నిన్ననే కదా! అప్పుడే బయటకు ఎలా తెలిసిందంటూ కొందరు మంత్రులు నెత్తీనోరూ బాదుకుంటున్నారు. కాంగ్రెస్ సర్కార్ కొలువుతీరిన తరువాత తొలిసారి నిర్వహిం చిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి, మం త్రులు చర్చించిన వివరాలు అక్షరం తేడా లేకుండా ప్రతిపక్షాలకు చేరిపోయాయి. ధరణి వెబ్ పోర్టల్ దుర్మార్గాలు, డ్రగ్స్ మహమ్మారిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించిన మరుసటి రోజే ఆ విషయాలన్నీ ప్రతిపక్ష నాయకులకు తెలిసిపోయాయి.

**గతంలోనే ఇంటెలిజెన్స్ హెచ్చరిక**

ముఖ్యమంత్రి కార్యకలాపాలకు సంబంధించిన ప్రతి విషయం బయటకు పొక్కుతున్న విషయం గతంలోనే బయటకు వచ్చింది. ఇంటెలిజెన్స్ అధికారులు వెంటనే అప్రమత్తమై ముఖ్యమంత్రితో ఈ విషయంపై చర్చించారని సమాచారం. ఫలితంగానే గత ముఖ్య మంత్రి వద్ద పనిచేసి, అక్కడే కొనసాగుతున్నవారిని గతేడాది జనవరిలో సమూలంగా మార్చివేశా-రని తెలుస్తున్నది. అయినా కూడా ప్రభుత్వానికి సంబంధించిన సమాచారం బయటకు వెళ్తూనే ఉంది.

**మంత్రుల వద్ద పాత ప్రభుత్వం అధికారులదే హవా!**

బీఆర్ఎస్ ప్రభుత్వంలో హవా చెలాయించిన పర్సనల్ అసిస్టెంట్లు, పర్సనల్ సెక్రటరీలు, ఓఎస్డీలు, పౌర సంబంధాల అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇమిడిపోయారు. మంత్రుల వద్ద దర్జాగా పనిచేస్తూ ఎప్పటిలాగే తమ హవా కొనసాగిస్తున్నారన్న విమ ర్శలు వినిపిస్తున్నాయి. కులాన్ని అడ్డు పెట్టుకుని కొం దరుపాగా వేయగా ప్రాంతం, పాత పరిచయాలను అడ్డుపెట్టుకుని మంత్రుల వద్ద చేరిపోయారని అం టున్నారు. మరికొందరు అయితే బీఆర్ఎస్ నాయకుల సిఫారసులతో చేరారని సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన కొత్తలో ఇంటెలిజెన్స్ నివే దిక ప్రకారమే తీసుకుంటామని చెప్పినప్పటికీ ఎవరి దగ్గర కూడా అమలు కాలేదని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఏమైందో ఏమో కాని ఇంటెలిజెన్స్ నివేదిక ఏమైందో ఏమో కాని ఇంటెలిజెన్స్ నివేదిక అటకెక్కిందంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేసిన వారిలో కొందరికి ఈ ప్రభుత్వంలో కూడా పదవులు దక్కాయి. నిన్నటి వరకు తెర చాటున పనిచేసిన ఒక పీఏ, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో దర్జాగా తిరగడం కనిపించింది.


# కాంగ్రెస్ నేతలంటే బిజెపిలో భయం

- అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు
- 2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క




**హైదరాబాద్- నీలగిరివార్త :** కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జిషీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్య్ర ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ-దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని దయాకర్ హెచ్చరించారు.

# లొంగుబాట్లు అనివార్యం







- లొంగిపోవాలి లేదా అణచివేస్తాం : కేంద్ర ప్రభుత్వం..
- శాంతి చర్చలకు తెలంగాణలో బీజం
- ఎత్తులు ఎత్తుగడలలో మావోయిస్టులు, సానుభూతిపరులు, పోలీసులు, ప్రభుత్వం

ఆపరేషన్ కాగర్ పేరిట మధ్య భారత్‌లో మావోయిస్టులపై కొనసాగుతున్న అణచివేత ఆరు పదుల మావోయిస్టుల ఉద్యమానికి ఊహించని పరిణామం అని చెప్పవచ్చు. అనేక దేశాల్లో అంతర్గత యుద్ధం చోటుచేసుకున్న ఏ దేశం కూడా పరిపూర్ణ అభివృద్ధి సాధించలేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టం చేస్తూ 2026 మార్చి నాటికి నక్సల్ నిర్మూలన భారత్ లక్ష్యంగా సాగుతున్న కాగార్ ఆపరేషన్ లో అడుగు అడు గున ప్రభుత్వం పైచేయి సాధిస్తుందనీ చెప్పవచ్చు. ఒక తెలంగాణ రాష్ట్రంలోనే గడిచిన నాలుగు నెలలో సుమారు 220 మందికి పైగా మావోయిస్టుల లొంగుబాట్లు, డెభై మందికి పైగా అరెస్ట్ కాబడటం, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్కౌంటర్ లలో బుధవారం నాటికి 140 మృతి చెందినట్లు, వందలాది మంది తుపాకీ వీడి జనం లోకి వస్తున్నట్లు మెయిన్ స్ట్రీమ్ మీడియా లెక్కలు చెబుతున్నాయి. తెలంగాణ ఐ.జీ చంద్రశేఖర్, కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఎస్పీ రోహిత్ రాజ్, ఎస్పీ షెబరిష్, ఛత్తీస్గఢ్ రాష్ట్రం కొండగోన్ జిల్లా ఐపీఎస్ అధికారి అక్షయ్ కుమార్ వంటి అధికారుల ఎదుట లొంగిపోతున్న నక్సల్స్ సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటం చూస్తే ఇది పోలీస్ శాఖ సాధిస్తున్న ఘన విజయం మాత్రమే కాదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై నమ్మకం సైతం పెరిగినట్లు ఓ వైపు మాత్రమే స్పష్టంగా కనిపిస్తుంది.

**లొంగిపోవాలి లేదా అణచివేస్తాం అంటున్న కేంద్ర ప్రభుత్వం..**

లొంగిపోవాలి లేదా అణచివేస్తాం అంటూ కేంద్ర ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో గత నెల హైదరాబాద్ కేంద్రంగా శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో చర్చలతోనే సమస్యలు పరిష్కారం అని సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జస్టిస్ చంద్ర కుమార్, ఛత్తీస్ ఘడ్ నుండి బేల భాటియా, తెలంగాణ నుండి ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ మావోయిస్టు జంపన్న తదితరులు పాల్గొని కేంద్రానికి పలు డిమాండ్ లు చేశారు. వెంటనే నాలుగు రోజుల వ్యవధిలో ఉస్మానియా యూనివర్సిటీలో ఎం.ఎం.ఆర్.ఐ పి.మురళి మనోహర్ ఆధ్వర్యంలో చేంజింగ్ కలర్స్ ఆఫ్ నక్సలిజం అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జయ ప్రకాష్ నారాయణ, మాజీ డి.జి.పి అరవింద్ రావు, మాజీ ఐఏఎస్ అధికారి నాగాలాండ్ ఎన్.ఐ.టి. చైర్మెన్ దాసరి శ్రీనివాస్, కే.శ్యామ్ ప్రసాద్, పేర్ల శేఖర్ రావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. నక్సలిజం తన రంగులు మార్చుకుని అర్బన్ మావోయిస్టులుగా అవతరించిందనీ పల్లెలు, పట్టణాలు, విదేశాల వరకు విస్తరించిందనీ అన్నారు. భారత్ లో అంతర్ యుద్ధం ఏర్పడేలా దేశాన్నీ ముక్కలు చేసేందుకు కుట్రలు చేసే విదేశీ సంస్థల నుండి నిధులు, ఆయుధాలు మావోయిస్టులకు సమకూర్చ్ తున్నట్లు. అర్బన్ మావోయిస్టులుగా కొన్ని లెఫ్ట్ ఆర్గనైజేషన్స్, వివిధ సంఘాలు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థలు, విశ్వ విద్యాలయాలు, క్రింద స్థాయి నుండి పై స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాలు ఉన్నట్లు వారికి కొందరు పోలీసులు సైతం సహకరిస్తున్నట్లు మాజీ డీజీపీ అరవింద్ రావు స్పష్టంగా తెలిపారు. గడిచిన పదిహేను రోజుల వ్యవధిలో ములుగు జిల్లా నుంచి కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలో మావోయిస్టుల కరపత్రాలు, గోడ పత్రాలు ప్రచారం లోకి రావడం ఆదివాసీల మీద అప్రకటిత యుద్ధం అంటూ ఆదివాసీ యువజన సంఘం, అలాగే వేట పేరుతో కర్రెగుట్టపైకి రావద్దని మావోయిస్టు కార్యదర్శి శాంత పేరిట కరపత్రం వెలుగులోకి వచ్చాయ్. ఇదే క్రమంలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జరుగుతున్న పోలీస్ ఆపరేషన్లను నిలిపివేయాలని చర్చలకు సిద్ధం అని ఇప్పటికే మావోయిస్టులు పేర్కొనడం జరిగింది. హైదరాబాద్ కేంద్రంగా చర్చల కమిటీ ఏర్పడటం, ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం ప్రాంతాల్లో కరపత్రాలు వెలుగులోకి రావడం మరి ముఖ్యంగా ఛత్తీస్ ఘడ్ మావోయిస్టులు తెలంగాణ రాష్ట్రంలోనే లొంగిపోవడం వెనుక తెలంగాణ పొలిటికల్ వైట్ కలర్ అర్బన్ మావోయిస్టులు మైండ్ గేమ్ ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ప్రభుత్వం చెబుతున్నట్లు రాష్ట్రంలో నక్సలిజం తుడిచిపెట్టుకు పోవడం దేవుడు ఎరుగు మావోయిస్టులకు సంబంధించి ఛత్తీస్ ఘడ్ లో ఏ ఘటనా జరిగిన వెనువెంటనే ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో పోలీసులు అప్రమత్తం కావడం చూస్తే ఈ ప్రాంతాలు నేటికి బలిపీఠం మీద ఉన్నాయి అనడంలో సందేహం అక్కర్లేదు అన్పిస్తుంది. సిరుల తల్లి సింగరేణి కొంగు బంగారం అంటారు అలాంటి సింగరేణి నేడు నిధుల కొరతతో కోల్ బెల్ట్ ప్రాంతం కరువుతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి నెలకొంది. బెల్ట్ యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగం పేదరికం నిస్సహాయతతో అసహనం, ఆవేశం వారిలో నిండి ఉంది. ఈ ప్రాంతాల పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించి ఉపాధి అవకాశాలు సృష్టించడం వల్ల నేరాల సంఖ్య తగ్గడం అసాంఘిక శక్తుల ఆటలకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు బెల్ట్ నిరుద్యోగులు.

**- జర్నలిస్ట్**
**అనిల్ భగత్..**

# కదంతొక్కిన కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి..**

పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తె-రలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట ఇటీ- కాంగ్రెస్ ఆధ్వర్యంలో అందుకే ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష్య సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు-ంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదని అన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ - అమిత్ షాకి అలవాటుగా మారిందని విమర్శలు చేశారు. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమనమైనవని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి పోస్టాఫీస్ వద్ద టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ధర్నా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీది క్షమించే గుణం.. మోదీ, అమిత్ షాలది కుట్ర గుణమని ఆరోపించారు. బీజేపీని అధికారంలోకి తెచ్చిన అద్వానీని ప్రధాన మంత్రిని ఎందుకు చేయ-లేదని అదే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ... మన్మోహన్ సింగ్‌ను ప్రధాన మంత్రిని చేశారని గుర్తుచేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు మోదీ, అమిత్ షాలకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని విమర్శించారు. స్వాతంత్య్ర సమరాన్ని ఉధృతం చేసేందుకు, ప్రజలను ఉద్యమానికి సమా-యత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్ అని జగ్గారెడ్డి గుర్తుచేశారు. నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోదీ, అమిత్ షాలు పుట్టనేలేదన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో బీజేపీ నేతల పాత్ర లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు

# జపాన్ కంపెనీ వస్తోంది!

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ-కి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీ-గా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ- రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

# గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

**పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్ట్**




**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ ఏర్పాటు అనం తరంతొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక పక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక పక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు హైకోర్టు లో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువా రం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీజీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలా వుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచా రణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారం తా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

# ఆయారామ్.. గయారామ్ సంస్కృతి కాంగ్రెస్‌దే

**మొదటిపేజీ తరువాయి..**

కూడా కాంగ్రెస్ గుంజుకుంది అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ పడగొట్టాల్సిన అవసరం లేదు. ప్రజల్లోనే తిరుగుబాటు వచ్చి కూలిపోతుంది. రేవంత్ రెడ్డి చేస్తున్న లుచ్చా పనులకు ప్రజలే బుద్ధి చెప్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాలి. రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా ఉండాలి. అలా అయితే మరో 20 ఏళ్ల వరకు ఎవరు కాంగ్రెస్‌కు ఓటు వేయరు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే ఆలోచన ఎజెండా మాకు లేదు. అవసరమైతే ఈ ప్రభుత్వాన్ని ప్రజలే రోడ్డుపై నిలదీస్తారు.. ఇంతకంటే పెద్ద పెద్ద నియంతల్ని ప్రజలు మట్టిలో కలిపారు అని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఓ పిరికి సన్నాసి. దర్శనం వెంకటయ్య అనే ఒక దళిత వృద్ధున్ని తీసుకుపోయి జైల్లో పెట్టించాడు. సోషల్ మీడియా కంటే ఎక్కువగా క్షేత్రస్థాయిలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉంది. ప్రజలు విమర్శిస్తే ఫీడ్ బ్యాక్ లాగా తీసుకోవాలి. అదే ప్రజాస్వామిక స్ఫూర్తి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

**మొదటిపేజీ తరువాయి..**

వ్యాపారులు,బిల్డర్లు తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీంకోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు అధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోడీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోడీ తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోడీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడింది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన ఆఇ÷ఎ కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు.

# భూభారతితో ప్రతి రైతుకు భద్రత

**మొదటిపేజీ తరువాయి..**

ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. ధరణిలో సమస్యలున్నాయి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చెప్పారన్నారు. ధరణిని అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలు కొల్లగొట్టిందని ఆరోపించారు. భూ భారతితో సమస్యలు తీరు-స్తామన్నారు పొంగులేటి. ఒక్క పైసా చెల్లించకుండానే భూ సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. అధికారులే ప్రజల దగ్గరకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. పేదల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల భూ సమస్యలను తెలుసుకోవడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో నాలుగు మండలాలు పైలట్ ఎంపిక చేసాం. మద్దూరు నేలకొండపల్లి ములుగు కామారెడ్డి జిల్లా కలెక్టర్లు అన్నీ మండల పర్యటించి భూభారతిపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. మే 1 నుంచి ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని రాష్ట్రవ్యాప్తంగా మిగతా 28 జిల్లాలో పైలట్ మండలాలుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారు. జూన్ 2న నాలుగు పైలెట్ మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు. మోడల్ మండలాల మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోకి రెవెన్యూ అధికారులు సందర్శిస్తారని అన్నారు. స్థానిక నాయకులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

**మొదటిపేజీ తరువాయి..**

డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్ధమైన విగా పరిగణించకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు- ఆయన స్పష్టం చేశారు. దీంతో కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీం కోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శుక్రవారం 18-4-2025





# హైదరాబాద్‌లో రెండవ రోజు కొనసాగుతున్న ఈడీ సోదాలు

**సురానా ఇండస్ట్రీస్ ఎండీ నరేంద్ర నివాసంలో నగదుస్వాధీనం**

**సాయి సూర్య డెవలపర్స్‌కు చెందిన సతీ ష్ ఇంట్లో భారీగా నగదు**



ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

హైదరాబాద్ నగరంలో రెండవ రోజు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ సోదాలు కొనసాగుతున్నాయి. దేశంలో ఆర్థిక నేరాలను అరికట్టే ఉద్దేశంతో ఈడీ చేపట్టిన ఈ దాడుల్లో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా సురానా ఇండస్ట్రీస్ ఎండీ నరేంద్ర సురానా నివాసంలో పెద్ద ఎత్తున నగదు స్వాధీనం కావడం కలకలం రేపుతోంది. ఈడీ ప్రాథమిక విచారణలో నరేంద్ర సురానా పలు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి, బ్యాంకుల నుంచి పొందిన రుణాలను వీటి ద్వారా అక్రమ లావా దేవీలకు ఉపయోగించినట్లు గుర్తించారు. ఈ షెల్ కంపెనీలకు నిధులు బదలాయింపుతో పాటు, భారీ మొత్తంలో రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడు లు పెట్టినట్టు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారం పై ఈడీ మరింత లోతుగా విచారణ జరుపుతోంది. ఈ సోదాల్లో మరో కీలక సంఘటన సాయి సూర్య డెవలపర్స్‌కు చెందిన సతీ ష్ ఇంట్లో భారీగా నగదు స్వాధీనం కావడం. అలాగే సాయి సూర్య సంస్థల కార్యాలయాల్లోనూ కోట్లల్లో నగదు పట్టుబడింది. గతంలోనే సైబరాబాద్ పోలీసులు సతీష్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వట్టి నాగులపల్లి ప్రాంతంలో వెంచర్ పేరుతో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును దృష్టిలో ఉంచు కుని ఈడీ అధికారులు సాయి సూర్య డెవలపర్స్‌పై విచారణ చేపట్టారు. ఇప్పటికే సంస్థకు చెందిన పలు బ్యాంకు లావాదేవీలు, ప్రాపర్టీల వివరాలను సేకరిస్తున్నారు. మొత్తం మీద ఈడీ దాడులతో నగర వ్యాప్తంగా ఆర్థిక నేరాలపై ఉక్కుపాదం వేసే దిశగా చర్యలు సాగుతున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఈడీ సోదాల్లో నగదు, షెల్ కంపెనీల వ్యవహారాలు వెలుగులోకి రావడం ఇప్పటికే ఉన్న పోలీసు కేసులతో ముడిపడడం వల్ల ఈ దర్యాప్తు మరింత ఉత్కంఠత కు గురిచేస్తోంది. ముందు ముందు రోజుల్లో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముంది.

# గాంధీ కుటుంబాన్ని రాజకీయంగా అణిచివేయాలని మోదీ కుట్ర

**హైదరాబాద్ ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నేతలధర్నా**




ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త

హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నేతలు ధర్నాకు దిగారు. ధర్నాలో పిసిసి చీఫ్ మహేష్ గౌడ్, మంత్రు లు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీవెంక ట్, మాజీ ఎంపీ వీహెచ్ సహా అనేకమంది కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ఈ కార్యక్రమానికి హాజర య్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ తీసుకొచ్చిన కుల గణన అజెండా మోడికి గుదిబండలా మారింది.అందుకే గాంధీ కుటుంబం పై కుట్రలు చేస్తున్నాడు. సొంత పార్టీ పత్రికకు కాంగ్రెస్ అప్పు ఇచ్చిందంటే అది మనమే మన సంస్థకు డబ్బులు ఇచ్చినట్టే? ఇందులో మనీ లాండరింగ్ ఎక్కడ ఉందో మాకు అర్థం కావడం లేదని అన్నారు. గాంధీ కుటుంబాన్ని రాజకీయంగా అణచివేయాలనే కుట్రగా ఈ కేసులను వాడుతున్నారని ఆరోపించారు.అలాగే మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఈడీ,ఛార్జ్‌షీట్‌లో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, పేర్లు చేర్చడంలో మోడీ భయం స్పష్టంగా కనిపిస్తోం ది. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ప్రభుత్వం ఏర్పరచుకున్న మోడీ, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం లోకి వస్తుందని భయపడ్తున్నాడని అందుకే గాంధీ కుటుంబంపై అవి నీతి ముద్ర వేయాలని చూస్తున్నారని విమర్శించారు.మంత్రి పొన్నంప్రభాకర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలకు మోడీ దిగుతున్నాడని అన్నారు. చట్టం అంటే రాజ్యాంగాన్ని గౌరవించడం. బీజేపీ లీడర్ కిషన్ రెడ్డి మాకు చట్టం గురించి ఉపదేశించాల్సిన అవసరం లేదని అన్నారు. విచారణను ఎవరూ అడ్డుకోవడం లేదని, మేము మీ పార్టీ లాగా మూరు[illegible]లు కాదని మరిచి పోవద్ద అన్నారు. ఈ ధర్నా కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది. మోదీ ప్రభుత్వంపై విమర్శ లతోపాటు, గాంధీ కుటుం బానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు తమ గొంతు ఎత్తారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

**- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూరు / ఏప్రిల్ 17 :** వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ కోకపేట్ క్యాంపు కార్యాలయంలో ఎంపీడీవోలు, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ అధికారులు, నాయకులతో మండలాల వారీగా ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిధులు మంజూరు చేయడం ఎమ్మెల్యేగా నా భాద్యత, గ్రామాలలో త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా నూతన బోర్లు వేయించాలని అధికారులను ఆదేశించారు. పైప్ లైన్లు మరమత్తులు, అవసరమైన ప్రదేశాలలో నూతన పైప్ లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రటరీలు,అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. జీన్ గుర్తీ గ్రామంలో శ్రీరాముల వారి ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన స్థానిక నాయకులు, సంబంధిత ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎంపిక చేసిన గ్రామాలలో ఇండ్ల నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులకు మొదటి విడతగా డబ్బులు మంజూరు అయినట్లుగా అధికారులు వివరించారు. త్వరలో నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామాల్లో నాయకుల సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రారంభించాలి ఎమ్మెల్యే సూచించారు. ముఖ్యంగా తాండూరు మున్సిపల్ పరిధిలో ఎస్ డి ఎఫ్ పనులు త్వరగా ప్రారంభించేట్లు పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. భూ భారతి చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, డి ఎల్ పి ఓ రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీ బావిగి భద్రేశ్వర జాతర ఉత్సవాలు

**- రేపు రథోత్సవం**

**- ఎల్లుండి లంకదాహనం**

**- భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్**





**తాండూరు /ఏప్రిల్ 17 :** తాండూరులో శ్రీ బావిగి భద్రేశ్వర జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే జాతర ఉత్సవాలకు ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్, ఈవో శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు. జాతరలో ప్రధాన ఘట్టమైన రథోత్సవం, లంక దహనానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈనెల 19న రథోత్సవం, 20న లంకా దహనం నిర్వహించనున్నారు. ఈనెల 15 నుంచి ప్రారంభమైన జాతర ఉత్సవాలు ఈనెల 23వ తేదీ వరకు కొనసాగుతాయి. జాతర ఉత్సవాలకు భక్తుల తాకిడి మొదలైంది. ప్రతిరోజు భద్రేశ్వర దేవాలయం నుంచి పల్లకి సేవ ప్రారంభమై గాంధీ చౌక్ మీదుగా రాజన్న గుడి గంజి వరకు చేరుకొని తిరిగి ఆలయానికి చేరుకుంటుంది. జాతర ఉత్సవాల్లో ప్రధానంగా రథోత్సవం, లంకా దాహనం చేపట్టనున్నారు. అదేవిధంగా జాతర ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకు బసవన్నకట్ట సమీపంలోని శిశు మందిర్ పాఠశాలలో ఎడ్ల ప్రదర్శన కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన ఎడ్లను రైతులు క్రయవిక్రయాలు చేపడతారు. అదేవిధంగా ఎడ్ల ప్రదర్శనలో రైతులను ఆకట్టుకునేందుకు ఆలయ కమిటీ బహుమతులను కూడా ప్రధానం చేస్తుంది.

శ్రీ బావిగి భద్రేశ్వర స్వామి చరిత్ర

తాండూర్ లో వెలసిన భద్రేశ్వర స్వామి ఆలయానికి ఒక చరిత్ర ఉంది. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో బీదర్ పట్టణానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న బావిగి గ్రామంలో జరిగే భద్రేశ్వర స్వామి మటన్ ఉత్సవాలను తిలకించేందుకు తాండూర్ పట్టణానికి చెందిన పటేల్ బసన్న ఎడ్ల బండి కట్టుకొని అక్కడికి వెళ్లారు. ఈ ఉత్సవాలకు వెళ్లిన పటేల్ బసన్నకు కలలో వచ్చిన భద్రేశ్వర స్వామి నీవు తీసుకువచ్చిన ఎడ్ల బండిని ఇక్కడే వదిలిపెట్టి ప్రసాదాలు తీసుకుని సొంత ఊరికి వెళ్లాలని సలహా ఇచ్చారంట. అయితే ఎడ్ల బండిని అక్కడే వదిలి పెట్టేందుకు మనసొప్పక ఎడ్ల బండి తిరిగి తాండూర్ కు తెస్తుండగా భద్రేశ్వర స్వామి ఎడ్ల బండిని వెంబడించారు. పటేల్ బసన్న భద్రేశ్వర స్వామిని కోరుతారు. అందుకు మటం స్వామి నిరాకరించి తాండూరుకు కాలినడకన వచ్చారట. ప్రస్తుతం ఉన్న భద్రేశ్వర స్వామి దేవాలయంలో ని గర్భగుడిలో అదృశ్యమయ్యాడని కథనం ఉంది. స్వామి అదృశ్యం కావడంతో కంగు తిన్న పటేల్ బసన్న కంగారుపడుతుండగా అదే రోజు రాత్రి బావిగి భద్రేశ్వరుడు బసన్నకు స్వప్నంలో దర్శనమిచ్చి నేనెక్కడికి పోలేదు. నీ బండి ఆగిన చోటే అదృశ్య రూపంలో ఉన్నాను. ఇక్కడే నాకు ఆలయాన్ని నిర్మించాలని స్వామి కోరినట్లు చరిత్రలో ఉంది. అదే రోజు నుంచి బసన్న గర్భగుడిని నిర్మించి ఆలయ నిర్మాణం పనులు చేపట్టినట్లు పూర్వీకులు చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో తాండూరు పట్టణం విస్తరించి పోవడంతో ఆలయం పట్టణ నడిబొడ్డున వెలిసింది.

**శ్రీ బావిగి భద్రేశ్వర జాతరకు 300 ఏళ్ల చరిత్ర**

శ్రీ బావిగి భద్రేశ్వర జాతరకు 300 ఏళ్ల చరిత్ర ఉందని పూర్వీకులు చెప్తుంటారు. తాండూర్ లో వెలసిన శ్రీ బావిగి భద్రేశ్వర స్వామిని దర్శించుకునేందుకు తాండూర్ ప్రాంత ప్రజలతోపాటు పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటు మహబూబ్నగర్, రంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్ ప్రాంతాలకు చెందిన ప్రజలు, భక్తులు వచ్చి భద్రేశ్వర స్వామిని దర్శించుకుంటారు.

శ్రీ బావిగి భద్రేశ్వర స్వామి ఆలయంలో నిత్యం పూజలు జరుగుతుంటాయి. ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూజలతో పాటు ధార్మిక ప్రసంగాలు, బసవ, శివ పురాణ ప్రవచనాలు నిర్వహిస్తారు ఈ ఆలయంలో శివలింగాన్ని నల్లరాతితో ఏర్పాటు చేయగా, ఉమామహేశ్వర, విగ్నేశ్వర, అక్కమాదేవి మూర్తులను పాలరాతితో రూపొందించారు. ఆలయం పైన అల్లమా ప్రభు బసవేశ్వరాది శివశరణలతోపాటు పార్వతీ పరమేశ్వరులు, లక్ష్మీ నారాయణుడు శ్రీవాణి చాతుర్ముఖం విగ్రహాలు దేవాలయ శోభను మరింత పెంచాయి. ఇటీవల నిర్మించిన గాలిగోపురం తో ఆలయ శోభను మరింత సంతరించుకుంది.

**జాతర ఉత్సవాలను విజయవంతంగా చేపడతాం : ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్**



భద్రేశ్వర జాతర ఉత్సవాలన విజయవంతంగా చేపడుతామని ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈనెల 15 నుంచి కొనసాగుతున్న జాతర ఉత్సవాలు ఈనెల 20 తేదీ వరకు కొనసాగుతాయి అన్నారు. ప్రతి నిత్యం ఆలయానికి వచ్చే భక్తులకు దేవాలయ సమీపంలోనే నిత్య అన్నదానం చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు వివరించారు. పల్లకి సేవ ఊరేగింపు కొనసాగుతుందన్నారు. జాతర సమీపంలో వారం రోజులపాటు ఎడ్ల ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న రైతులకు ప్రత్యేక బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.

**భద్రేశ్వర జాతరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం : ఆలయ కమిటీ ఈవో శేఖర్ గౌడ్**



భద్రేశ్వర స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఈవో శేఖర్ గౌడ్ తెలిపారు. ప్రతి ఏడాది వారం రోజులపాటు జరిగే జాతర ఉత్సవాలను విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు, ప్రజలకు అన్ని ఏర్పాట్లు కల్పించినట్లు వివరించారు. ఆలయ సమీపంలో నిత్యం అన్నదానం కొనసాగుతుందన్నారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి ఎంతగానో ఉపయోగపడుతుంది

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

గురువారం పూడూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్‌ఓఆర్ చట్టం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతిని చేపట్టడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం చెందిందని గ్రహించిన ప్రజా ప్రభుత్వం భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూభారతి-2025 చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్‌ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతుందని మంత్రి తెలిపారు. రైతులు తమ సొంత అవసరాలు ఆడపిల్లల పెళ్లిళ్ల ఖర్చుల నిమిత్తం వారసత్వంగా వచ్చిన భూములను అమ్ముకోవడానికి గత ధరణి-2020తో ఎంతో ఇబ్బందికరంగా ఉండేదని ఇలాంటి లోటుపాట్లను గుర్తించిన ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా భూభారతి చట్టాన్ని రూపొందించిందని మంత్రి తెలిపారు. ధరణి చట్టం కారణంగా నెలల తరబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగేదని ఆయన అన్నారు. గతంలో 18 లక్షల ఎకరాల భూమిని, ప్రభుత్వ స్థలాలతో పాటు వారికి నచ్చే విధంగా మార్చేసి పార్ట్-బి పేరుతో ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని ఆయన తెలిపారు. ధరణి ఇబ్బందులను గుర్తించి తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్న మాటకు కట్టుబడి రైతులకు , అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందని మంత్రి తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రోజుకు రెండు మండలాల చొప్పున అధికారులు పర్యటించి భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని మంత్రి అధికారులకు సూచించారు.

స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు శిథిలావస్థలో ఉన్న పరిగి తాసిల్దార్ నూతన కార్యాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు, నిర్మాణ పనులు చేపట్టాల్సిందిగా మంత్రి తెలిపారు.

శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...



రాజ్యాంగం ద్వారా ఈ దేశానికి దిశానిర్దేశం చేసిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పుట్టిన రోజు నాడే భూ భారతి అమలులోకి రావడం నిజంగా గొప్ప విషయం. తల్లితో బిడ్డది బంధం అయితే భూమితో రైతుది అనుబంధం అన్నారు. గత ప్రభుత్వ పెద్దలు భూమితో రైతు అనుబంధాన్ని దూరం చేయడానికి ధరణి అనే మాయను తీసుకువచ్చారని, వేలాది ఎకరాల దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల భూములను లాక్కున్నారని అన్నారు. గ్రామాలలో కుటుంబాల మధ్య, అన్నాతమ్ముళ్ళ మధ్య చిచ్చు పెట్టించి వారి మధ్య విభేదాలను సృష్టించారని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తానని హామి ఇచ్చారని ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఇప్పుడు రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని తెలిపారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు, భూమితో రైతుకు ఉన్న అనుబంధం అర్థమవుతుందని ఆయన అన్నారు. భూ భారతి అమలుతో రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు. భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయన్నారు. ధరణితో రైతుల గుండెల్లో రైళ్ళు పరిగెడితే భూ భారతితో రైతులు గుండెల మీద చేయి వేసుకుని హాయిగా నిద్రపోవచ్చని ఆయన అన్నారు.

హైదరాబాద్ దగ్గర ఉండడంతో మన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఏ మారుమూల ప్రాంతానికి వెళ్ళినా భూముల రేట్లు కోట్లలో ఉన్నాయి. అమాయకులైన రైతులు మోసపోకుండా భూ భారతి అండగా ఉంటుంది. భూ భారతితో మీ భూములకు 100 శాతం భద్రత ఉంటుంది. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని, మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవాల్సిన అవసరం లేదు. భూ




భారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయి. సామాన్యులకు కూడా అర్థమయ్యే విదంగా సరళంగా డిజైన్ చేశారని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు మీకు అందుబాటులో ఉంటూ సహాయం చేస్తారని, మీకు ఇంకా అనుమానాలు ఉంటే రెవెన్యూ అధికారులను కలిసి నివృత్తి చేసుకోవాలని స్పీకర్ రైతులకు సూచించారు.

రైతుల సంక్షేమంతో పాటుగా దేశ రక్షణ విషయంలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి గారు చొరవ చూపారు. ఇదే పూడూరు మండలం రామగుండం అటవీ ప్రాంతంలో లో నావీ రాడర్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వ పాలకులు కేంద్రం నుండి నష్టపరిహారం డబ్బులు తీసుకుని తరువాత మాట మార్చితే ముఖ్యమంత్రి ముందుకొచ్చి దేశ రక్షణ మన ప్రాధాన్యత అని భూమిని ఇచ్చి రాడర్ స్టేషన్ కు శంఖుస్థాపన చేయించారని ఆయన అన్నారు.

ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని దేశ చరిత్రలో మొదటి సారిగా 25 లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు.

ఈ సందర్భంగా శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి, శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి, బయ్యాని మనోహర్ రెడ్డి లు మాట్లాడుతూ... ప్రజల సమస్యలను తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందిస్తూనే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడుతుందని అన్నారు. భూ భారతి ద్వారా కొత్త ఆర్ ఓ ఆర్ చట్టాన్ని తీసుకొని వచ్చి భూ సమస్యలు సులభతర పరిష్కారానికి నాంది వేయడం శుభ పరిణామని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ లు భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం విధి విధానాలను రైతులకు తెలియజేశారు.

అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్లు భరత్ గౌడ్, లక్ష్మీనారాయణ లతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీచైతన్య విద్యార్థులకు అభినందించిన ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి



తాండూరు / ఏప్రిల్ 17 :
తాండూరు శ్రీ చెతన్య విద్యార్థులను చేవెళ్ల ఎం పి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభినందించారు. గురువారం పాఠశాలను సందర్శించారు. తాండూరు పట్టణంలోని ఆదర్శనగర్ లో గల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు నేషనల్ స్పేస్ సెటల్ మెంట్ కాంటెస్ట్ -2025 లో పాల్గొని దక్ష్ అనేప్రాజెక్టుకు గాను జాతీయస్థాయిలో ద్వితీయసానం సాధించగా, విద్యార్థులను చేవెళ్ళఎం.పి. కొండా విశ్వేశ్వరరెడ్డి అభినందించారని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ తెలియజేశారు.
కొండా విశ్వేశ్వర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివితేనే మంచి స్థాయికి చేరుకోగలరని మంచి భవిష్యత్తును పొందగలరని అన్నారు. తాండూరు విద్యార్థులు నాసాకు దక్ష్ అనే ప్రాజెక్టును తయారుచేసి జాతీయస్థాయి లో ద్వితీయ స్థానం సాధించడం ఆనందదాయకం అన్నారు. అనంతరం ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్థులు దక్ష్ దబాడే,హర్షిత్, నేహ ,ప్రభంజన్ రెడ్డి ,వివేక్ , వశీకర్ , షర్జిల్, ప్రణతి, సైదా ఫాతిమా లను ప్రత్యేకంగా అభినందించారు.ఇటీవల ఒలంపియాడ్ లో లాప్ టాప్, ట్యాబ్ లు బహుమతులుగా పొందిన శ్రీ సాహితీ సాహూ, సంహితలను ప్రత్యేకంగా అభినంధనలు తెలిపారు. ఇటీవల జరిగిన నేషనల్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ 2025లో తాండూరు శ్రీ చైతన్య విద్యార్థులు అనే ప్రాజెక్టుకు జాతీయస్థాయిలో ద్వితీయ స్థానం వచ్చింది .ఈ ప్రాజెక్టులో భూమిపై అధిక జనాభా వనరుల కొరత మరియు పర్యావరణ క్షీనతను తగ్గించడానికి, అంతరిక్షంలో స్వీయ నిరంతర మానవ కాలనీని స్థాపించడానికి అనుకూలమైన అంశాలను విద్యార్థులు ప్రాజెక్టుగా రూపొందించారు. విద్యార్థులను మరియు నాసా సిబ్బందిని పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం వెంకట్, స్టేట్ కోఆర్డినేటర్ సురేష్, జోనల్ కోఆర్డినేటర్లు వీరస్వామి, తులసి, ఆఫ్రీన్ భాగ్యశ్రీ లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ మదర్, బిజెపి నాయకులు రమేష్, మాజీ కౌన్సిలర్లు సాహూ శ్రీలత, అంతారం లలిత, డీన్ విజయ్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఇర్ఫాన, ప్రైమరీ ఇంచార్జ్ పూజ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ అనిత, నాసా ఇంచార్జ్ సాయి ప్రసాద్ రెడ్డి, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వీడ్కోలు వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి
పాఠశాల విద్య మధురానుభూతులను మిగులుస్తాయని చాలా కీలకంగా వ్యవహరిస్తున్నాయని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకై ఆనాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ సొంత ఖర్చులతో నిర్మించబడిన మండల్ ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో 5వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా హెచ్ఎం కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని, లక్ష్యాలు సాధించే విదంగా శ్రమించాలని వారు చెప్పారు. తరగతి గదుల్లో భోదించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్రభావం చూపుతుందని వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, వార్డ్ మెంబర్ శ్రీకళ, పాఠశాల హెచ్ఎం పాండురంగ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సురభి కాలనీ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, ఉపాధ్యాయుని-ఉపాధ్యాయులు దేవదాస్, అశ్రఫ్, మౌనిక, వనిత, విజయ, మాధవి, పూజిత, మహేశ్వరి, మల్లికాంబ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరించిన చల్మెడ

## రజతోత్సవ సభ విజయవంతం చేయాలని పిలుపు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి








వేములవాడ పట్టణలో చెల్మెడ ఈనెల ఏప్రిల్ 27న తలపెట్టిన ఛలో వరంగల్ ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి చల్మడ లక్ష్మీనరసింహా రావు అన్నారు. ఈ సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించి బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాల కావస్తున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్ గారి అధ్యక్షతన వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద జరుగు తున్నందున బహిరంగ సభకు నియోజవర్గం నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు రైతులు ప్రజలు, ప్రతి ఒక్కరు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పట్టణ కార్యదర్శి క్రాంతికుమార్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య మ్యాకల ఎల్లయ్య మల్యాల దేవయ్య మాజీ కౌన్సిలర్లు విజయ్, మారం కుమార్ నరాల శేఖర్ సిరిగిరి చందు నాయకులు రామతీర్థపు రాజు నీలం శేఖర్ కొండ కనకయ్య శ్రీకాంత్ గౌడ్ మ్యాకల రవి మంతెన సంతోష్, ఈర్లపల్లి రాజు గోపు పరశురాములు కృపాల్ ఇస్మాయిల్ కమలాకర్ రెడ్డి పోతు అనిల్ పర్వేజ్ పట్టణ వార్డు ఇన్చార్జిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కోయ శ్రీ హర్షని ఘనంగా సన్మానించిన తాజా మాజీ సర్పంచ్ నీరజ వెంకటేష్

నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :ఏప్రిల్ 17:
తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి రెవిన్యూ చట్టం అవగాహనా సదస్సులో భాగంగా అంతర్గాం మండలం రైతు వేదికలో జరిగిన కార్యక్రమంకి వచ్చిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షని శాలువాతో ఘనంగా సన్మానించిన పొట్యాల తాజా మాజీ సర్పంచ్ ఎదులాపురం నీరజ వెంకటేష్.



# సమస్యల పై సమీక్షా సమావేశం జరిపిన పిఏ సి చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి




శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి , జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ నిర్వహించారు.ఈ సందర్భంగా పి పసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, సమిష్టి కృషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలుచేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగింది . పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, రోడ్లు, డ్రైనేజి, మంచి నీటి వసతి, విధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేయాలని అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్లు వేయాలని తెలియచేశారు.అంతర్గత రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేయాలని, కాలనీలలో పూర్తి స్థాయిలో రోడ్ల ను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.రాబోయే వర్షాకాలం లోపు నాలల విస్తరణ పనులను వేగవంతం చేయాలని , పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, నాలల పూడికతీత పనులు వేగవంతం చేయాలని, వర్షాకాలంలోపు నాలలలో పేరుకుపోయిన చెత్త చెదారం ను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడలని, ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వర్షాకాలంలో వచ్చే లోపు అన్ని పనులు పూర్తి చేసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని %ూూజ% చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు.ప్రజఅవసరాల దృష్ట్యా లింక్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని,కూడలి ల సుందరికరణ చేపట్టాలని, చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని చైర్మన్ గాంధీ తెలియచేసారు.
ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ రహిత సమాజం కోసం ట్రాఫిక్ మెరుగుదల పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ప్రత్యేక డ్రైవ్ పెట్టి ఫూట్ పాత్ ల అక్రమాలను తొలగించాలని, ఫూట్ ఫాత్ ఆక్రమించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని, బాటసారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని , ప్రజలకు మెరుగైన సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని చైర్మన్ గాంధీ తెలియచేసారు. కాలనీలలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు చైర్మన్ గాంధీ తెలియచేశారు. ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండి,క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పని చేయాలని, అన్ని కాలనీ లను సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని, కాలనీ లలో చేపడుతున్న పనులలో వేగం పెంచాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్. ఈ శంకర్ నాయక్, ఈ ఈ ప్రసాద్, ఈ ఈ ఇంద్ర బాయి , డి ఈ దుర్గ ప్రసాద్, డి ఈ విశాలాక్షి, డి ఈ శ్రీదేవి, ఏ ఈ జగదీష్, ఏ ఈ ప్రశాంత్, రషీద్, ఏ ఈ ప్రతాప్, ఏ ఈ సంతోష్ , సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ పాదయాత్ర

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి
శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ బస్తీలలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైనేజీ పలు సమస్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమ స్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, బస్తీల్లో పలు చోట్ల స్ట్రీట్ లైట్లు లేక చీకట్లో నడవాల్సిన పరిస్థితి నెలకొందని కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిఎం బ్రిజేష్, డిజిఎం నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి,



మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, గఫర్, సాయికిరణ్ గౌడ్, మహేష్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సత్యనారాయణ, నరసింహ, నర్సింహా రెడ్డి, దస్తగిరి, రజాక్, అలీ, శ్రీనివాస్, అశోక్, రేణు, రమేష్, నాగేశ్వరరావు, రామకృష్ణ, శేషరావు, ప్రవీణ్, గౌతమ్, గిరిజ, లక్ష్మి, స్థానికవాసులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ చట్టం ప్రాముఖ్యత వివరించిన ఎమ్మార్వో

నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :ఏప్రిల్ 17:
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లి రైతువేదిక లో గురువారం రోజున భూ భారతి నూతన రెవెన్యూ చట్టం పై అవగాహణ సదస్సు నిర్వనిర్వహించడం జరిగినది. ఈ అవగాహణ సదస్సునకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వేణు లకు అంతర్గాం మండల తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.ఈ అవగాహణ సదస్సులో మండల తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ సభకు అధ్యక్షత వహిస్తూ భూ భారతి - నూతన రెవెన్యూ చట్టం యొక్క విధి విదానాలు, చట్టం యొక్క ప్రాముఖ్యత, దీని ద్వారా ప్రజలకు ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష భూ భారతి-నూతన రెవెన్యూ చట్టం యొక్క కీలక అంశాలు రికార్డులో తప్పుల సవరణలు, వ్యవసాయ భూముల యొక్క రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వ భూముల మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూములకు మ్యుటేషన్, సదబైనామల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాల జారీ, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నఖలు పొందే విధానాలు మొదలగు విషయములపై కూలంకుషంగా అవగాహణ కల్పించినారు. ఈ సందర్భముగా భూ భారతి చట్టం గురించి పవర్





పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూడా రైతులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్యూటీలో ఉన్న వ్యక్తికే విధులకు రావడం లేదంటూ నోటీస్ ఇచ్చిన గ్రామ కార్యదర్శి



నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :ఏప్రిల్ 17
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గామ టి టి ఎస్, గ్రామ కార్యదర్శి అంకం రవి చెయ్యని తప్పుకు డ్యూటీలో ఉన్న ఎస్సీ దక్కలి,కులానికి చెందిన బాణాల రాజేష్ కు నోటీస్ ఇవ్వడం మూలంగానే మనస్థాపానికి గురై ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జిల్లా కో కన్వీనర్ ఇండి బిల్లి రవీంద్ర కుమార్ ఆరోపించారు. అంతర్గాం మండలం టి టి ఎస్ గ్రామ కార్యదర్శి వేధింపులు భరించలేక
ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ బాణాల రాజేష్,ను వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి పరామర్శించారు.అనంతరం విలేకరులతో మాట్లాడారు, గత పది సంవత్సరాలుగా క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న బాణాల రాజేష్,ను,ఏ అధికారి కూడా ఇబ్బందులకు గురి చేయలేదని అంకం రవి కార్యదర్శిగా నియమితులైన దగ్గర నుండి పంప్ ఆపరేటర్ బాణాల రాజేష్ ను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ వ్యక్తిగత పనులను కూడా చేయించుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వ పనుల వల్ల కార్యదర్శి, వ్యక్తిగత పనులు ఒకటి రెండుసార్లు చెయ్యకపోవడం మూలంగానే కక్ష కట్టి కుల వివక్షలతో కులం పేరుతో గత ఆరు నెలలుగా దూషిస్తున్నాడని ఆరోపించారు. సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తహసిల్దార్ తో మాట్లాడి పంపు ఆపరేటర్ బాణాల రాజేష్ ను ఆలయం వద్ద పనులకు,కూడా వినియోగించుకున్నారని అన్నారు. ఆలయం వద్ద పనులు చేశాడన్న అక్కతో గ్రామ కార్యదర్శి అంకం రవి, బాణాల రాజేష్ కు ఏప్రిల్ ఏడో తేదీన



పనులకు వస్తలేవు అంటూ నోటీసు ఇచ్చారని, ఒకవైపు విధులు నిర్వహించే వ్యక్తికే నోటీస్ ఇవ్వడంతో మనస్థాపానికి గురైన బాణాల రాజేష్ తల వెంట్రుకలకు వేసుకునే మందు తాగి ఆత్మహత్యాయత్నం ప్రయత్నించారని అన్నారు. అపస్మారక స్థితిలో ఉన్న రాజేష్ ను గోదావరిఖని ఆసుపత్రికి అక్కడ నుండి వరంగల్ ఆసుపత్రికి తరలించారని వెల్లడించారు, రాజేష్ ప్రస్తుతం కోలుకున్నప్పటికీ ప్రమాదకర పరిస్థితిలోనే ఉన్నాడని చావు బతుకుల మధ్య ఉన్న రాజేష్ ను కనీసం గ్రామ కార్యదర్శి అంకం రవి. ఏమి జరిగిందో ఇప్పటివరకు కూడా తెలుసుకోకపోవడం ఆయన వ్యవహారానికి నిదర్శనం అన్నారు. గ్రామ కార్యదర్శి అంకం రవి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అందుకు ఏసిపి సీఐతో పాటు సీపీ ని కలుస్తామన్నారు, అంతేకాకుండా నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ దృష్టి కూడా తీసుకువెళ్తామన్నారు, గ్రామ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని అన్నారు.

# జిల్లా కలెక్టరేట్లో ఒకే బయోమెట్రిక్‌తో తంటాలు పడుతున్న ఉద్యోగులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి కలెక్టరేట్లో ఉద్యోగులు రాగానే వారు వచ్చినట్లుగా బయోమెట్రిక్ లో వేలిముద్ర వేయడం జరుగుతుంది. అందుకుగాను కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన రెండు బయోమెట్రిక్ మిషన్లలో ఒకటి చెడిపోయి ఒకటే పని చేయడంతో బయోమెట్రిక్ పెట్టేందుకు ప్రతిరోజు కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే సుమారు 500 మంది వరకు ఉద్యోగులు బయోమెట్రిక్ వద్దకు వెళ్లి ముద్ర వేస్తారు. గురువారం ఉదయం ఒకే మెషిన్ పనిచేయడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి అదనంగా మరో బయోమెట్రిక్ మిషిన్ ఏర్పాటు చేయాలని కలెక్టరేట్ ఉద్యోగులు కోరుతున్నారు.

# మాచారెడ్డి మరియు రామారెడ్డి పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
స్టేషన్ రికార్డులు, హిస్టరీ షీట్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర తెలియజేశారు. గురువారం జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర ఆకస్మికంగా మాచారెడ్డి మరియు రామారెడ్డి పోలీస్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా స్టేషన్ల పరిసరాలను పరిశీలించి, స్టేషన్‌లో ఉన్న రికార్డులను పరిశీలించి, పోలీస్ స్టేషన్ పనితీరును తెలుసుకొని, పోలీస్ స్టేషన్ల సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామ పోలీసు అధికారుల (విలేజ్ పోలీస్ ఆఫీసర్) కు కేటాయించబడిన గ్రామాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసులో దర్యాప్తులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపి అదేవిధంగా విజిబుల్ పోలీసింగ్ ఉండాలని, సిబ్బంది అధికారులు స్టేషన్‌కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, సిబ్బంది అధికారులు 24ు7 అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో కృషి చేయాలని అన్నారు. హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నైట్ బీట్, పెట్రోల్లింగ్ అధికారులు విధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బంది వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పి సూచించారు.

# జుక్కల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
ఉత్తర్వులు జారీచేసిన మల్టీజోన్-1 ఐజిపి.
విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర వెల్లడి.
జుక్కల్ పోలీస్ స్టేషన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ యం. అంబర్ సింగ్ (%ఎజ% -1641) పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో, బాధితులు, నేరస్తులతో చనువుగా ఉంటూ వారికి అనుకూలముగా వ్యవహారిస్తానని డబ్బులు డిమాండ్ చేస్తున్నట్టుగా జిల్లా ఎస్పీ దృష్టికి రావడంతో సస్పెన్షన్ వేటు వేశారు.

# సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై ఈడి చార్జిషీట్లో పేర్లను ఖండిస్తూ కాంగ్రెస్ శ్రేణుల ధర్నా



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీల పై బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా చార్జిషీట్ లో పేర్లు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై కక్షపూరిత విధానాలు ఆవలంబిస్తున్నదని దానిలో భాగంగా నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్ లో అక్రమంగా ఇరికించారని మోడీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలు పొందాడు, ఓర్వలేని బీజేపీ నాయకులు అక్రమ కేసులు పెట్టారు అని, అలాగే అక్రమ ఛార్జి షీట్ దాఖలు చేశారని వాపోయారు, మతతత్వ పార్టీలో మానవత్వం లేదని, కావాలని రాహుల్ గాంధీ సోనియా గాంధీ పేర్లను ఛార్జ్ షీట్ లో ఇరికించిన బీజేపీ పార్టీని వచ్చే ఎన్నికల్లో బొంద పెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, బస్వరాజు శిరీష-శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు దామెర సర్వేశం, బిల్ల శ్రీకాంత్, ధూపం సంపత్, జన్ను రవి, జన్ను అరుణ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్, తూర్పు అధ్యక్షులు ఎండి సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజనాల శ్రీహరి, గోరింటాల రాజు, చాగంటి శ్రీనివాస్, కరాటే ప్రభాకర్, జంజీరాల వేణు, ఆరెల్లి రవి, గజ్జల లింగమూర్తి, తిరుపతి, బోలుగోడు శ్రీనివాస్, తోట బాలరాజు, రామా యాదగిరి, రాముల బాబు, భైరబోయిన చంద్రమౌళి, ఎండి ఇమ్రాన్, పెండ్యాల కొమురయ్య, చిరంజీవి, గుండేటి సతీష్, ఉమేందర్, ఇసంపల్లి ప్రభాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో సమీక్షా సమావేశం

## నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే కడియం



హనుమకొండ నీలగిరి వార్త.

హన్మకొండ కనకదుర్గ కాలనిలో ఎమ్మెల్యే నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిసి పంచాయతీ రాజ్ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈజిఎస్, సీఆర్ఆర్, ఎంఆర్ఆర్, ఎస్సీపీ, ఎస్డీఎఫ్, ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా మంజూరు అయిన పనులన్నింటిని రానున్న రెండు నెలల కాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఈజీఎస్ ద్వారా మంజూరు అయిన సిసి రోడ్లు, డ్రైన్లను ఏప్రిల్ 30వరకు పూర్తి చేయాలని అన్నారు. సీఆర్ఆర్ ద్వారా మంజూరు అయిన 5 రోడ్లను ఈ వర్కింగ్ సీజన్ లోనే పూర్తి చెయాలని తెలిపారు. ఎస్సీపీ నిధులను 5ప్యాకేజిలుగా విభజించి టెండర్లు పిలవాలని, మే 15వరకు పనులు ప్రారంభమై జూన్ 15వరకు పూర్తి కావాలని సూచించారు. ఎస్డీఎఫ్, ఎంపీ ల్యాడ్స్ కింద మంజూరు అయిన పనులను వీలైనంత తొందరలో పూర్తి చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో ఏ నిధుల ద్వారా ఎన్ని పనులు మంజూరు అయ్యాయి...?, వాటి విలువ ఎంత...? అందులో ఎన్ని పనులు పూర్తి అయ్యాయి.....? ఇంకా పూర్తి కావాల్సినవి ఎన్ని.....? పూర్తి కాకపోవడానికి గల కారణాలు ఏంటి....? అనే వివరాలను పూర్తి స్థాయి నివేదిక అందజేయాలనీ అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్లు పనుల్లో జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఎస్సీ, ఈఈ లు, డీఈలు, ఏఈలు ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఈఈ, డీఈలు, ఏఈలు, ఇతర అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పకడ్బందీగా ఎల్.ఆర్.ఎస్ అమలు: కలెక్టర్ డాక్టర్ సత్య శారద.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఎల్ జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఎల్.ఆర్.ఎస్ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జిడబ్ల్యుఎంసీ, నర్సంపేట, వర్ధన్నపేట, మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో 41 వేల 754 భూ ప్లాట్ ల క్రమబద్ధీకరణకు దరఖాస్తులు రాగా అందులో 24 వేల 699 దరఖాస్తులకు ఫీజుల చెల్లింపు కొరకు మంజూరు చేయగా అందులో 5787 మంది 107 కోట్ల 61 లక్షల రూపాయల మేర ఫీజులు చెల్లించగా, 382 మందికి క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్లు అందజేయడం జరిగిందని, మిగిలిన ఫీజు చెల్లించిన దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ సత్వరమే జారీ చేయుటకు చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ మాట్లాడుతూ ఏప్రిల్ 30 వరకు ఎల్.ఆర్.ఎస్ రుసుం చెల్లిస్తే 25% రాయితీ లభిస్తుందని, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను జిల్లాలో వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ లకు సంబంధించి భూ క్రమబద్ధికరణ మంజూరు పత్రాలు సైతం ఫీజు చెల్లిస్తే జారీ చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ ఫీజు వసూలు పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఫీజు చెల్లించిన దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ సత్వరమే జారీ చేయాలని అన్నారు. పట్టణాలు నగరాల్లో చెల్లింపులు ఏప్రిల్ 30 లోపు కడితే వచ్చే 25% రాయితీ పై ఎల్.ఆర్.ఎస్ ప్రజలకు వివరించేలా ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ విసిలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, డిఎఓ అనురాధ, డిటిసిపి జ్యోతి, జిల్లా మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికి రూపొందించిన భూభారతి చట్టం చారిత్రాత్మకం

పరకాల నీలగిరి వార్త.

నూతన ఆర్ ఓ ఆర్ చట్టంపై గీసుగొండ ,సంగె%శీ% లలో జరిగిన అవగాహన సదస్సులలో కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,
రాష్ట్రంలో భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం చారిత్రాత్మకమైనదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.
వరంగల్ జిల్లా గీసుగొండ మండలం కొనాయిమాకుల రైతు వేదిక, సంగె%శీ% మండలం కేంద్రంలోని రైతు వేదిక వద్ద గురువారం రైతులు, ప్రజలకు నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూభారతి-నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన పలు అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు.
ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరినప్పుడే దానికి సార్ధకత ఏర్పడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి దేశానికే రోల్ మోడల్ అని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలనే సదుద్దేశంతో భూభారతి పోర్టల్‌ను తీసుకొచ్చామని తెలిపారు. రైతులు, ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ధరణి పోర్టల్ తీసుకురా వడంతో గ్రామాల్లో మన శ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతులు, ప్రజలు భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు ఒక్క పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు, ప్రజలకు భూహక్కులు లభిస్తాయన్నారు. ఈ చట్టం ద్వారా ఏవైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని, తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో నేటి నుండి అన్ని మండలాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ భూమి హక్కుల భద్రం భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకురావడం జరిగిందని అన్నారు. 1971లో అమలు చేస్తున్న చట్టంలో ట్రాన్సాక్షన్స్, మ్యుటేషన్, సక్సెషన్ లో సమస్యలు, లోపాలు ఉండటంవల్ల వాటిని సవరిస్తూ 2020 సంవత్సరం ఆర్ ఓ ఆర్ చట్టంలో కొన్ని మార్పులు చేసినను ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, అందులో ఆపిల్ వ్యవస్థ లేదని తెలిపారు. దీన్ని సులభతరం చేస్తూ భూభారతి చట్టం ఫిబ్రవరి లో తీసుకువస్తూ రెండు నెలల్లోనే రాష్ట్ర ప్రభుత్వం నియమ, నిబంధనలను రూపొందించిందని అన్నారు. ఈ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్ఓఆర్ కరెక్షన్, నాలా, అప్పీల్, భూముల వివరాలు, భూముల మార్కెట్ విలువ, నిషేధిత భూములు, ఈ చలాన్ అప్లికేషన్ స్టేటస్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ వివరాలు, ఇతరాల పేరిట ప్రత్యేక మాడ్యూల్స్, సెక్షన్స్ గురించి కలెక్టర్ వివరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలను రైతులు ప్రజలకు తెలియజేసేందుకు ఈరోజు నుండి 25వ తేదీ వరకు జిల్లాలో ప్రతిరోజు రెండు మండలాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇంతకు ముందు ఉన్న ధరణిలో కోల్పోయిన హక్కులు, కొత్త



చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. నూతన చట్టం ద్వారా తప్పులు సవరించుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే తహసీల్దార్ రిపోర్ట్ మొదలుకొని ఆర్డిఓ, కలెక్టర్, ఆపైన సిసిఎల్ఏ వరకు అప్లై చేసుకునే అవకాశం ఉందన్నారు. చట్టంలో ఉన్న ప్రకారం గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించనుందన్నారు. ఈ సందర్భంగా నూతన చట్టం, తమ భూ సమస్యల గురించి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అభిప్రాయాలను వెల్లడించారు. సదస్సులో సంగేమ్, గీసుగొండ మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన భూ సమస్యలపై రైతులు, ప్రజల సందేహాలను రెవిన్యూ అధికారులు నివృత్తి చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ లు రియజోద్దీన్, రాజ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

వర్ధన్నపేట నీలగిరి వార్త.

హనుమకొండ రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఫంక్షన్ హాలులో ప్రజా పాలన, ప్రగతి బాట భూభారతి చట్టం రైతులకు చుట్టం, భూభారతి చట్టంపై ప్రజలు రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ రైతులకు, ప్రజలకు చదివి వినిపించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పలు భూ సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్, ఆర్డిఓ, తహసిల్దార్ దృష్టికి తీసుకురాగా నూతన చట్టం ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జవాబిచ్చారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేని ఎందుకయ్యా నాని నియోజకవర్గ ప్రజలు, ఐనవోలు మల్లికార్జున స్వామి ఆశీర్వాదాలతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. మామునూరు సభలో అనేక సమస్యలమయంగా ఉన్న ధరణి పోర్టల్ ను రద్దు చేస్తానని రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారంగా



భూసమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందన్నారు. సమస్యల మయంగా మారిన ధరణి పోర్టల్ స్థానంలో భూ సమస్యలు పరిష్కరించే విధంగా భూభారతి చట్టం నిలుస్తుందన్నారు. భూభారతి చట్టంతో భూ కబ్జాదారులకు వణుకు పుడుతుందన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 24 గంటలపాటు అందుబాటులో ఉంటున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేలు, నాయకులు ఎప్పుడు వెళ్లిన వెంటనే అపాయింట్మెంట్ లభిస్తుందన్నారు. ధరణిలో ఉన్న లోపాలు, ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు నిర్వహించి ప్రజలు, రైతుల అభిప్రాయాలను స్వీకరించడం జరిగిందన్నారు. అందరి అభిప్రాయాల మేరకు భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. అదేవిధంగా ప్రజలతో, ప్రజలందరి మధ్యలో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండాలని తమకు సూచించారని అన్నారు. రైతు రుణమాఫీ విషయంలోనూ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదలకు సన్న బియ్యంను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిందని అన్నారు. చెరువులు, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఊరుకునేది లేదన్నారు. భూ భారతి చట్టం జూన్ రెండవ తేదీ నుండి ఆన్లైన్ అవుతుందన్నారు. ఐనవోలు తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ కార్యాలయ భవనాలకు ప్రారంభోత్సవం త్వరలో చేయనున్నట్లు తెలిపారు.
ప్రభుత్వ ఆస్తులు, ప్రభుత్వ భూములు కాపాడుకునే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు.
ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ భూ భారతి చట్టం పై నిర్వహిస్తున్న ఈ సదస్సులో చట్టానికి సంబంధించిన వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న రికార్డుల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించుకునేందుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గతంలో సాదా బైనామా ద్వారా అప్లికేషన్లు పెట్టుకున్నారని, సాదాబైనామా అప్లికేషన్లను భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించునుందన్నారు. వారసత్వ భూములు, మ్యుటేషన్ విషయంలో ఏవైన తప్పులు జరిగినా వాటిని సవరించుకునే అవకాశం ఈ చట్టం ద్వారా లభిస్తుందన్నారు. ఈ చట్టం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సదస్సు హాజరైన వారిని కోరారు. భూ సమస్యలపై రైతులు, ప్రజల నుండి అప్లికేషన్ స్వీకరించేందుకు తహసీల్దార్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని, హెల్ప్ డెస్క్ లలో వినతులను అందజేయాలని తెలియజేశారు. టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ తమ భూ సమస్యలను అధికారులకు తెలియజేసి పరిష్కరించుకునే అవకాశం ఈ చట్టం ద్వారా లభించిందన్నారు. భూ సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. చట్టం తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా రైతులు, ప్రజలు, అధికారులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతులు, ప్రజలు చెప్పేవి వాస్తవమైన కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి ఉండేదని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. రానున్న రోజుల్లో గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించి ప్రజల భూ సమస్యలను పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనురాధ, తహసిల్దార్ విక్రమ్ కుమార్, ఇన్చార్జి ఎంపీడీవో రఘుపతి రెడ్డి, హసన్పర్తి పిఏసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు స్థానిక నాయకులు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబంతో సన్న బియ్యం భోజనం చేసిన పొదెం వీరయ్య

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో, ఒక నిరుపేద లబ్దిదారుడి ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఏఐసీసీ సభ్యులు శ్రీ పొదెం వీరయ్య . భద్రాచలం పట్టణం ఎంపీ కాలనీ సన్నబియ్యం లబ్దిదారుడు కొండా సతీష్ ఇంట్లో జిల్లాలోని ఎస్సీ సెల్ యూత్ కాంగ్రెస్ కిసాన్ సేల్ మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గౌరవ జిల్లా అధ్యక్షులు.... లబ్ధిదారుడి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యులను వివరాలు అడిగారు. దొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు వాటిని తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని



చెప్పిన సతీష్ కుటుంబ సభ్యులు, ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. 200 యూనిట్స్ వరకు ఉచిత కరెంట్, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అందుతున్నాయా అని సంక్షేమ పథకాల గురించి పొదెం వీరయ్య వారి నుంచి ఆరా తీశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల తమకు ఎంతో ఉపయోగపడుతుందని కొండా సతీష్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

## పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం నియోజకవర్గం అభద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో చికిత్స పొందిన పోలిశెట్టి వికాస్ సీఎం రిలీఫ్ ఫండ్ కి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అప్లై చేయాగా అట్టి వారికి 44,000రూ,,ల చెక్కు రావడం జరిగింది. అట్టి చెక్కును స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా వికాస్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పాంజ్ పార్క్ ఫ్రేమ్ వర్క్ ఫర్ రెసిలెంట్ ఓపెన్ స్పేసెస్ సామర్థ్య అభివృద్ధి శిక్షణ

స్టాఫ్ రిపోర్టర్ వరంగల్.

చెన్నైలో గురువారం జరిగిన "స్పాంజ్ పార్క్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ రెసిలెంట్ ఓపెన్ స్పేసెస్" పై సామర్థ్య అభివృద్ధి శిక్షణలో భాగంగా రెండవ రోజు కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే స్థానికం గా ఉన్న ఎం.ఎస్. స్వామినాథన్ వెట్‌ల్యాండ్ ఎకో పార్క్ ను క్షేత్ర స్థాయి లో సందర్శించి కొనసాగుతున్న విధానాన్ని పరిశీలించారు. క్షేత్ర స్థాయి పర్యటన అనంతరం కమిషనర్ మాట్లాడుతూ వరదలను గణనీయంగా తగ్గించడం జలాశయాలను పునరుద్ధరించడానికి స్థానిక వాతావరణాన్ని సానుకూలంగా ప్రభావితం చేయడానికి దశలవారీ ప్రక్రియల ద్వారా ప్రణాళిక, రూపకల్పన అమలు చేయడం నిర్వహణ అప్‌గ్రేడ్ చేయడం ద్వారా పట్టణ పరిపాలనకు ఈ కార్యక్రమం మార్గనిర్దేశం చేస్తుందని ఇలాంటి ప్రకృతి ఆధారిత పరిష్కారాలు సహజ సిద్ధ వాతావరణ స్థిరమైన నగరాలకు మార్గాన్ని సుగమం చేస్తూ స్థిరమైన పట్టణ అభివృద్ధిని ప్రోత్సహిస్తాయని చిత్తడి నేలల వ్యవస్థ ను ప్రకృతి కి అనుకూలంగా పార్క్‌లలో సహజ సిద్ధంగా ఏర్పాటు చేసి మురికినీటి ప్రవాహాన్ని వచ్చేలా చూడడం సెడిమెంటేషన్ వ్యవస్థలో మొదటి దశ అని చిత్తడి నేల తో పాటు ఎయిరేషన్ బేసిన్ ఫైటోరేమీడియేషన్ పాండ్ లు ఇందులో ఉంటాయని పార్క్‌లోకి ప్రవేశించే మురికినీటిని ఫిల్టర్ చేయడానికి ట్రీట్ చేయడానికి మూడు దశల ప్రక్రియ కొనసాగుతుందని నీటి లో ఉన్న భౌతిక మలినాలను కాలుష్యాలను



తొలగించడం ద్వారా ప్రాథమిక దశతో ప్రారంభం అవుతుందని పార్క్ లో దక్షిణ దిశ నుండి వచ్చే వరద నీటి ప్రవాహం కుడి వైపున ఉన్న చెరువుకు ప్రవాహాన్ని తీసుకువస్తూ చెరువు యొక్క వ్యూహాత్మక శ్రేణి నీటి యొక్క వేగాన్ని తగ్గిస్తుందని సిల్ట్, ఇసుక ఇతర అవక్షేపాలు వంటి భారీ ఇసుక రేణువులు దిగువన మిగిలిపోతాయి. ఈ ప్రక్రియ నీటిలో గల మలినాలను సమర్థవంతంగా తగ్గిస్తుంది. ఆవర్తన డీసిల్టింగ్ విధానం ద్వారా పేరుకుపోయిన బురద తొలగించబడుతుందని కమిషనర్ తెలిపారు.

# పోలీసులకు పట్టుబడిన గంజాయి



పరకాల నీలగిరి వార్త.

పరకాల పట్టణంలో గంజాయి విక్రయిస్తూన్న ముగ్గురు వ్యక్తులను పరకాల పోలీసులు అరెస్ట్ చేశారు 3లక్షల5వేల 900రూపాయల విలువ గల 6కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరకాల, ఒడిషా, ఉత్తరప్రదేశ్ లకు చెందిన నిందితులు ఒడిషా గంజాయి తక్కువ ధరకు కొని పరకాల పట్టణంలో అధిక ధరకు విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డారని పరకాల ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ తెలిపారు.